

పూల పండుగ బతుకమ్మ



జమ్మికుంట: బతుకమ్మ పండుగ అంటేనే తీరొక్క పూలు గుర్తుకువస్తాయి. మా చిన్నతనంలో పండుగ వచ్చిందంటే ఇంటి నుంచి కావుల గట్ల వరకు వెళ్లి అక్కడ దొరికే తీరొక్క పువ్వులను పోటీపడి తీసుకువచ్చేవాళ్లం. భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులందరం కూర్చొని పోటీపడి పేర్చేవాళ్లం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పండుగను జరుపుకునేది. తెలంగాణ ఆడపడుచులు సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ.

– చిట్టిమల్ల పార్వతి, గృహిణి, జమ్మికుంట

ఉత్సాహంగా ఆడుకుంటాం



గన్నేరువరం: పండుగకు వారం నుంచి పూలను సేకరించే పనిలో ఉంటాం. తోట, చేలల్లో కనబడే గునుగు, తంగేడు పూలు, బంతిపూలను తీసుకువచ్చి కట్టలు కడుతూ బతుకమ్మను పేర్చుతాం. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటాం.

– దుద్దు రేణుక, మాజీ సర్పంచ్, మైలారం

తొమ్మిది రోజులు సంబరాలే



గన్నేరువరం: బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తొమ్మిది రోజులు సంబరాలే. గ్రామంలో పెద్ద సందడి నెలకొంటుంది. పండుగ రోజుల్లో షాపింగ్, చిన్న బతుకమ్మ, పెద్ద బతుకమ్మ ఆటపాటలతో గడిచిపోతోంది. తోటి స్నేహితులు. కుటుంబసభ్యులు, గ్రామస్తుల మధ్య పండగను ఎంతో హుషారుగా గడిపేస్తాం.

– అటికం సంయుక్తరాణి, జంగపల్లి, బీటెక్ విద్యార్థిని

క్లుప్తంగా

వైద్యశిబిరానికి స్పందన



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన రామిడి మాధవరెడ్డి మెమోరియల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ, సీఐ తిరుమల్‌గౌడ్, మాజీ సర్పంచ్ పాకల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద తగ్గించాలి



మాట్లాడుతున్న జగన్, అంజిరెడ్డి

గన్నేరువరం: కుక్కల దాడులను నివారించాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్, సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి అధికారులను కోరారు. ఈసందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, చిన్నపిల్లలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పశువులపై సైతం దాడులు చేస్తున్నాయని, పశువైద్యాధికారులు, మండల పరిషత్ అధికారి, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంతాల రాంభూపాల్‌రెడ్డి, తేల్ల భాస్కర్, న్యాత రాజేందర్, బామండ్ల శంకర్, శ్రీరామ్ శ్రీనివాస్, దొగ్గలి మల్లయ్య, గొల్లపెల్లి తిరుపతి, గొల్లపెల్లి అంజయ్య, రాపోలు రవి, హన్మంతు, బోయిని మల్లయ్య పాల్గొన్నారు.

కాలనీకి హద్దులు ఏర్పాటు

రామడుగు: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ పరిధి ఎస్సీ కాలనీకి రెవెన్యూ అధికారులు భూ హద్దులు ఏర్పాటు చేశారు. గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీకి 41 ఏళ్ల క్రితం ప్రభుత్వం 4.22 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అప్పుడు కాలనీ ఏర్పాటు చేసుకోకపోవడంతో కొందరు భూ కబ్జాకు పాల్పడుతున్నారని, గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు విన్నవించుకోగా హద్దులు ఏర్పాటు చేయాలని ప్రజాదర్బార్‌లో డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ ఆధ్వర్యంలో విన్నవించుకున్నారు. కరీంనగర్ ఆర్డీవో హద్దులు నిర్ణయించాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారికి ఆదేశాలు జారీ చేయడంతో ఈ నెల 5, 6 తేదీల్లో హద్దులు ఏర్పాటు చేశారు. కాగా రెవెన్యూ అధికారులు భూ సమస్యను పరిష్కరించినందుకు ఎస్సీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరుకాపు కమిటీ



మాదాపూర్ మున్నూరుకాపు కార్యవర్గం

గన్నేరువరం: మున్నూరుకాపు మాదాపూర్ గ్రామశాఖ కమిటీని ఆదివారం ఆ సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో గ్రామంలో సమావేశమై ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మార్గం వీరయ్య, సలహాదారులుగా మార్గం స్వామి, బాలయ్య, ఉపాధ్యక్షులుగా బాలయ్య, రవి, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, కార్యదర్శిగా పెద్ద వీరస్వామి, కోశాధికారిగా ఉమాపతి, సహాయ కార్యదర్శులుగా ఎన్నం అంతయ్య, మార్గం రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా రాజయ్య, లింగయ్య, రాజయ్య, కొమురయ్య, రాజయ్య నియామకమయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కటకం తిరుపతి, మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గంప వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మార్గం మల్లేశం, గ్రామసభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం

వీణవంక: మండలంలోని ఇప్పలపల్లి గ్రామ రెడ్డిసంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముదిగంటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోమాల్‌రెడ్డి, కోశాధికారిగా పింగిళి సదాశివరెడ్డి, సెక్రెటరీగా మల్లారెడ్డి, డైరెక్టర్లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రెడ్డి కులబాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని, నియామకానికి కృషి చేసిన రెడ్డి కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

సభ్యత్వ నమోదు పరిశీలన

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామం వివిధ బూత్‌ల్లో బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదును పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గౌతమ్‌రెడ్డి, రాజేందర్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి రమేశ్, బండారి తిరుపతి, పొల్సాని సంపత్‌రావు, సాంబమూర్తి గాండ్ల శ్రీనివాస్, రాజు, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి



శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో కళాకారులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. మండలంలోని తాడిజర్రి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈర్ల మహిపాల్ నేతృత్వంలో బడికె కవిత, ఎదుల మహేశ్వరి ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన బోనాల కోలాటం శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కళాకారులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించి ఉపాధి పొందడానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిరుమల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత శ్రీనివాస్, పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, మ్యాకల ఎల్లయ్య, రామిడి సురేందర్, ఒగ్గు మధు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై

వీణవంక: యువత క్రీడల్లో రాణించాలని ఎస్సై తోట తిరుపతి అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బతుకమ్మ వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబరాలు జరుపుకోవాలని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సిలివేరు రంజిత్, వెంకటేశ్, రాజు, దాతలు గొట్టు పుల్లయ్య, బాలగోని పర్శరాం, మడికొండ రవీందర్‌రావు, కిరణ్‌రావు ఉన్నారు.

కోరపల్లిలో క్రికెట్ పోటీలు

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామంలో పల్లె కనుకమ్మ మొగగిలయ్యగౌడ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఆరు టీంలు పోటీల్లో పాల్గొన్నాయి. ముదురోజుల పాటు పోటీలు ఉంటాయని, చుట్టు పక్కల గ్రామాల యువకులు పోటీల్లో పాల్గొననున్నారని నిర్వాహకులు పల్లె రవికుమార్‌గౌడ్, రంజిత్‌గౌడ్ తెలిపారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.12వేలు, రెండో బహుమతి రూ.8 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కడవేర్గు సంపత్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన గణేశ్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

టీషర్ట్స్ పంపిణీ

గంగాధర: గంగాధర ప్రీమియం లీగ్ పోటీల్లో పాల్గొంటున్న ఠాగూర్ కింగ్స్ జట్టుకు వెంకంపల్లి గ్రామ మాజీ సర్పంచు ముక్కెర మల్లేశం ఆదివారం టీషర్టులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా తీసుకోవాలని ఆటల ద్వారా స్నేహభావరం పెరుగుతుందని పేర్కొన్నారు.

దుర్గామాతకు పూజలు



గునుకులకొండాపూర్‌లో దుర్గామాత వద్ద పూజలు

గన్నేరువరం: దుర్గామాత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లలితాత్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మండలంలోని గునుకులకొండాపూర్‌లోని దుర్గామాత విగ్రహం వద్ద చిన్నారులు ప్రత్యేక వేషధారణలో పూజలు నిర్వహించారు.

జమ్మికుంట: పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతకు వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. హౌజింగ్‌బోర్డు కాలనీలో భక్తులు 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. భవానీ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీదుర్గాదేవికి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవతామూర్తిని ప్రత్యేకంగా అలకరించారు. వెదిర, దేశరాజ్‌పల్లి గ్రామాల్లోని భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

9న సామూహిక అక్షరాభ్యాసం

చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం సామూహిక అక్షరాభ్యాసానికి ముస్తాబవుతోంది. 9న ఆలయంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్‌స్వామి తెలిపారు. మూలా నక్షత్రం సరస్వతి అమ్మవారి పూజ జరుగుతుందని, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించాలనుకునేవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలంటూ నిరసన



నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

హుజూరాబాద్‌రూరల్: ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను అధికారులు వెంటనే తొలగించాలని నిరసిస్తూ ఆదివారం ప్రజాసంఘాల నాయకులు చెట్ల వద్ద నిరసన తెలిపారు. చెట్ల ద్వారా ఎలర్జీలు వస్తున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, గతేడాది తెలంగాణ ప్రభుత్వం మొక్కలను నిషేధించినప్పటికీ ప్రభుత్వ అధికారులు తొలగించకుండా నిర్లక్ష్యం వహించడంతో ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. హుజూరాబాద్ పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో అంతడుపుల బాబు, జేరిపోతుల మహేందర్, మాదుగుల ఓదెలు, రుద్రారపు రామచంద్రం మాదిగ, తడికమళ్ల శేఖర్, నమిండ్ల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు భువనచంద్ర, మోరె సతీష్, కోడూరి సమ్మయ్య, సొల్లు స్వామి, నిరంజన్, శ్రీకాంత్, ప్రదీప్, శంకర్, శ్రీధర్,రాకేశ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మాట్లాడుతున్న ముస్తాక్ అలీ

మానకొండూర్: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జమాతే ఇస్లామీ, హింద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. నేత్ర, దంత, జనరల్ వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో వైద్యులు రోగులకు పలు ఆరోగ్యపరమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి ముస్తాక్ అలీ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని, గ్రామాల్లోనే వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల రోగాలకు త్వరగా వైద్యం అందించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోహైల్ అహ్మద్ ఖాన్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, తసీఫ్, అంజత్‌ఖాన్, శరత్ రోగులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

గంగాధర: మండలంలోని ఉప్పర మల్యాల గ్రామం నుంచి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా కేంద్రాలకు వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారని వారికి బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్ సముద్రాల అజయ్‌కుమార్ కరీంనగర్ వన్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ నుంచి కొత్తపల్లి, వెదిర, కురిక్యాల, ఉప్పరమల్యాల, గర్శకుర్తి, విలాసాగర్, కొదురుపాక, వేములవాడ ద్వారా సిరిసిల్ల వరకు బస్సు నడిపిస్తే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.



శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామం యాదవవాడలో చిన్నపాటి వర్షానికి సీసీరోడ్డుపై నీరు నిలుస్తోంది. వర్షం నీరు నిల్వకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రభాకర్, ఎంపీడీవో, శంకరపట్నం, సెల్ నంబర్: 90142 24249

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రాష్ట్రవ్యాప్తంగా 'హైడ్రా' అమలు చేయాలి



మాట్లాడుతున్న మల్లేశం, నాయకులు

చిగురుమామిడి: రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం అన్నారు. మండలంలోని గాగిరెడ్డిపల్లిలో ఆదివారం ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. హైడ్రా చట్టం ప్రజామోదయోగ్యమైన చట్టమని, జిల్లాల్లో చట్టాన్ని అమలు చేసి అన్యాక్రాంతమైన చెరువు, కుంటలను కాపాడాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేపట్టాలని కోరారు. సమావేవంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయిశెట్టి చంద్రయ్య, ఇన్‌చార్జి నాగరాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, మత్స్యకారుల సొసైటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, గందె రమేశ్, గునుకుల రాజేశ్వర్‌రెడ్డి, శంకర్, వెంకటస్వామి, ప్రశాంత్, పవన్ పలువురు పాల్గొన్నారు.

టీచర్‌కు సన్మానం



శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న నాయకులు

శంకరపట్నం: తెలంగాణ ఉద్యమ సమయంలో శంకరపట్నం టీజేఏసీ చైర్మన్‌గా పనిచేసిన మొలంగూర్ టీచర్ శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్‌ను ఆదివారం కరీంనగర్‌లో ఓరుగంటి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆత్మీయసత్కారం చేశారు.

రూ.83,301 విరాళం



మొక్కు చెల్లిస్తున్న అభిషేక్, కుటుంబ సభ్యులు

గన్నేరువరం: రామడుగు మండలం వెల్చి గ్రామానికి చెందిన భూమయ్యభాగ్యలక్ష్మి కుమారుడు అభిషేక్ తన భార్య రమ్యతో కలిసి ఆదివారం రూ.83,301 సమర్పించి మానసాదేవి ఆలయంలో మొక్కు చెల్లించుకున్నాడు. ఐటీలో ఉద్యోగం సాధిస్తే మొదటి వేతనం విరాళంగా అందజేస్తానని మొక్కుకున్నట్లు అభిషేక్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, ఆలయ అర్చకులు అమర్‌నాథ్‌శర్మ, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: మానేరు పరివాహక ప్రాంతం నుంచి విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి మల్లికార్జున్ అనే ట్రాక్టర్ డ్రైవర్ అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్నాడు. ఈక్రమంలో మండలంలోని కోరపల్లి గ్రామం వద్ద ట్రాక్టర్‌ను పట్టుకొని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి ఆదివారం రాత్రి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలుంటాయన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

కరీంనగర్‌క్రైం: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ కోటేశ్వర్ తెలిపారు. వివరాలు.. శనివారం రాత్రి కరీంనగర్ టూ డిపో డ్రైవర్ సురేశ్ తన బస్సును పార్కింగ్ ప్లేస్‌లో పార్కింగ్ చేస్తుండగా మద్ది సిద్దు అనే వ్యక్తి బస్సు టాప్ ఎక్కాడు. బస్సు డ్రైవర్ అతడిని కిందకు దిగమని చెప్పడంతో సిద్దు కోపంతో తన వద్ద ఉన్న కత్తితో సురేశ్‌పై దాడి చేశాడు. ఈ విషయంపై కంట్రోలర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు సిద్దును ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కేసు నమోదు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌లో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్సై రవి తెలిపారు. గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య ఈ నెల4న రాత్రి సమయంలో బైక్‌పై ఉండగా ఇదే గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాస్ దాడి చేశాడు. దీంతో సమ్మయ్య కోమాలోకి వెళ్లాడు. వెంటనే కుటంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. ఆదివారం సమ్మయ్య భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం



హుజూరాబాద్‌రూరల్: ఆత్మీయ సమ్మేళనంలో 1998-99 విద్యార్థులు



జమ్మికుంట పట్టణంలో 2006-09 డిగ్రీ విద్యార్థులు ..

తిమ్మాపూర్/జమ్మికుంట/హుజూరాబాద్‌రూరల్/గన్నేరువరం/చిగురుమామిడి: హుజూరాబాద్‌లోని నవభారతి స్కూల్ 1998–99, ఉషోదయ స్కూల్ 2003–04, చిగురుమామిడి మండలం ఇందుర్తి జెడ్పీహెచ్ఎస్ 1996–97, గన్నేరువరం మండలం గుండ్లపలి గీత ఆశ్రమ పాఠశాల 1999–2000, తిమ్మాపూర్ మండలం అలుగునూర్ జెడ్పీహెచ్ఎస్ 2003–04, ఎల్ఎండీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1991–92 పదోతరగతి, జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల 2006–09 విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా చదువుకున్న రోజుల నాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లు, లెక్చరర్స్‌ను ఘనంగా సన్మానించారు.



హుజూరాబాద్‌రూరల్: సమావేశమైన 2003-04 విద్యార్థులు



తిమ్మాపూర్: అలుగునూర్ జెడ్పీహెచ్ఎస్ 2003-04 టెన్త్ విద్యార్థులు



తిమ్మాపూర్: ఆత్మీయ సమ్మేళనంలో ఎల్ఎండీ పాఠశాల 1991-92 పదో తరగతి విద్యార్థులు



గన్నేరువరం: గుండ్లపల్లిలో..



చిగురుమామిడి: ఇందుర్తిలో..